WBCL12-1-1-TE

# విడిచిపెట్టాస్తున్నాను! - క్రైస్తవ జీవితమును ఎందుకు జీవించలేవు- కార్యక్రమం 1

**అనౌన్సర్:** నేడు ద జాస్ ఆంకర్ బర్గ్ షోలో: మీరెప్పుడైనా, "నేను విడిచిపెట్టేస్తున్నాను! క్రైస్తవ జీవితమును నేను జీవించలేను" అన్నారా?

**డా. వైనే ఏ. బార్బర్:** కొన్ని రోజులు నేను లేచినప్పుడు, జాస్, నేను మీతో సత్యాన్ని ఒప్పుకుంటున్నాను, నేను క్రైస్తవుడనుగా కూడా అనుకోను. అలాంటి వాళ్లలో ఒకరుగా ఉండటానికి కూడా నేను ప్రయత్నించటంలేదు. నా ఉద్దేశము, అలాగే నేను పొద్దునే లేస్తాను. "ప్రభువా, నేను దొంగిలించలేదు, పాపపు ఆలోచనలు నాకు లేవు. నేను అబద్ధమాడలేదు, మోసగించలేదు, కాని నేను మంచమును దిగాలనుకుంటున్నాను" అన్న వృద్ధుని యొక్క మాటలను మీరు వైనే ఉంటారు.

దేవుడు నన్ను చేయమని చెప్పినది చేయగల సామర్థ్యము నాకు లేదు. నేను క్రైస్తవ జీవితాన్ని జీవించలేను. కనుక నన్ను బలపర్చడానికి, నా నుండి నీవు ఆశీస్తునట్లుగా నివసించడానికి కావలసిన బలమునిచ్చి సమర్థునిగా చేయడానికి నాలో ఒకరు నివసించాలి.

అవును, నాకొక నూతనమైన స్వభావము వచ్చింది, నేను క్రీస్తు స్వభావములో పాలివాడనయ్యాను. కాని నేనింకా శరీరమును అదుపుచేసుకోవాలి మరియు ఇదే మనకు క్రీస్తును హృదయములో అంగీకరించిన వెంటనే మొదలయ్యే నిరంతర యుద్ధము.

**అనౌన్సర్:** నేటి మన అతిథి సభలలో ప్రసంగీకుడు, రచయిత మరియు పాస్టరు డా. వారినే బార్బర్, చిటగాంగ్ టేనస్సీలోని వుడ్లాండ్ పార్క్ బాప్టిస్టు సంఘు కాపరి.

డా. పైనే ఏ. బార్బర్: ఆయన మనలో నివసించి మననుండి ఆశించు వాటన్నిటిలా జీవించుటకు బలపరుస్తాడు. అదే శుభవార్త. అదే సువార్తలోని అందమైన విషయము. అది రక్షణ దగ్గరే ఆగిపోదు. అది ప్రారంభము. క్రీస్తు మనలో నివసించడానికి వచ్చును. ఆయన మన నిత్య జీవము. ఆయనే మన జీవము అదే ప్రజలు అర్ధము చేసుకోవాలి. అదే రీతిగా నీవాయను అందుకున్నావు, అదే రీతిగా నీవు ప్రవర్తించు. ఆయన యందు నమ్మిక యుంచుము.

అనౌన్సర్: ఈ ప్రత్యేకమైన ద జాస్ ఆంకర్ బర్గ్ షో చూడటానికి మిమ్ము్మను ఆహ్వానిస్తున్నాము.

*****

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మా కార్యక్రమానికి స్వాగతము. మీకొరకు నాయొద్ద అద్భుతమైన అతిధి ఉన్నారు. ఆయన పేరు డా. పైనే బార్బర్, నేనాయనను పిలవడానికి కారణము జీవితమంతా సంఘములో ఎదుగుతూ క్రైస్తవ జీవితము ఎలా జీవించాలని నేర్పించబడిన క్రైస్తవులకు సహాయము చేయగల క్రైస్తవలోకములోని ఏకైక వ్యక్తి ఇతడే అనుకుంటున్నాను. వారు ప్రయత్నించారు, వారు ప్రయత్నించారు కాని ఘోరముగా విఫలమయ్యారు, అవునా. దానిని ఇప్పుడే నేను వివరించనున్నాను. మీరు నిరుత్సాహబడ్డారు మారు విసిగిపోయి యున్నారు. మీ క్రైస్తవ జీవితములో ఏదో కొదువగా ఉంది; అదేమిటో మీకు తెలియదు. మీరొకపేళ విడిచిపెట్టి యుండవచ్చు. మరియు అందుకే నేను పైనేను ఆహ్వానించాను.

కాని నేడు ఈ కార్యక్రమాన్ని చూస్తున్న వారందరికి సంబంధించినదిగా నేను ఆలోచిస్తున్న ప్రశ్నతో ప్రారంభిస్తాను. మీలో చాలామంది చాలాకాలము ముందు మా కార్యక్రమమును చూసియుంటారు, అయితే ప్రభువైన యేసును నీవు నిజముగా తెలుసుకున్నావా అని నేననుకుంటున్నాను. కనుక నేను రక్షణకు కావలసిన ప్రాధమిక విష్యాలేమిటనే దానితో ప్రారంభిస్తాను. మరియు అదెందుకో ఇక్కడున్నది; పైనే, మీ

వయస్సు 34 సంవత్సరాలు, మీరు ఎనిమి సంవత్సరాలుగా యవ్వనులకకు పరిచర్య చేస్తున్నారు. మీరిప్పటికే పరిచర్యలో ఉన్నారు కాని మీరింకా క్రైస్తవు కాదనే గ్రహింపుకు మీరు వచ్చారు.

డా. వైనే ఏ. బార్బర్: అది నిజమే.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మరియు ప్రతి ఆదివారము ఆరాధనకు వెళుతున్న మనవాళ్లనేకులను గురించి భయపడుతున్నాను; క్రైస్తవులు కాకుండా ఆరాధనకు వేళ్ళని అనేకమందికూడా ఉన్నారు. ఇదంతా ఏమిటని వాళ్ళు తెలుసుకోవా లనుకుంటున్నారు. మన ఈ కార్యక్రమాన్ని 200 దేశాలలో చూస్తున్న వారున్నారు. వారందరికీ క్రైస్తవ విశ్వాసమేమిటో తెలియాలి? దీనినేది భిన్నత్వ మేమిటి? కాని మీవలె మందిరములో ఉన్నవారితో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిద్దాము. దేవుడు నీకు చూపించిన వాటిలో నీవు కోల్పోయిన సమాచారమేమిటి? మీరు నిజముగా క్రైస్తవ విశ్వాసిగా ఎలా అవుతావో మాట్లాడుకుందాము. ఇక్కడున్న ప్రాధమిక విషయాలేమిటి?

డా. వైనే ఏ. బార్బర్: మంచిది, నా స్వంత అనుభవంలో, మీకు తెలుసా, క్రైస్తవ కుటుంబములో పెరుగుతుండటం వలన, మీరు పాపము చేయగలరనే విషయాన్ని త్వరగానే అర్ధముచేసుకుంటారు; దానిలో నాకే సందేహము లేదు. కాని నేను పాపినేని విషయము నాకు అర్ధముకాలేదు. మీరు చేయాలనుకునేది చేస్తున్నారు ఎందుకంటే మీరేమైయున్నారో అదే మీరు కనుక. మరియు నేను ఆ వ్యత్యాసమును చూసినప్పుడు. అది లేఖనములో వ్రాయబడినట్లు, మనము శుభవార్తను గురించి మాట్లాడుకుంటున్నాము కాని కొంత బాధాకర వార్తకూడా ఉంది.

ఆ బాధాకర వార్తేమిటి ఏమిజరిగిందంటే, అది రోమా 5:12 లో ఉంది, "ఇట్లుండగా ఒక మనుష్యునిద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు

పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను." తర్వాత 18 వచనమును రండి, "కాబట్టి తీర్పు ఒక్క అపరాధమూలమున వచ్చినదై, మనుష్యుల కందరికిని శిక్షావిధి కలుగుటకు ఏలాగు కారణమాయెనో," లోకములో అదెలా జరిగి యుండవచ్చు? మంచిది, ఇది మనలను మొదటికి అనగా ఆదికాండము నకు నడిపిస్తుంది. మరియు మనమెక్కడ చూచేది ఆదాము - ఆదాముగా పిలువబడినది, మరొక మాట, నూతన అమెరికను స్టాన్డర్డ్ తర్జుమాలో రెండవ అధ్యాయము 20 వచనంలో అది మానవుడిని వ్రాయబడింది. కాని ఇక్కడ మొదటిసారి "ఆదామనే" మాట ఉపయోగించబడింది - దేవుడతనిని మొదటిగా సృష్టించినట్లుగా చూస్తాము. ఇప్పుడు, వ్యవహార రీత్యా అది నిజంకాదు, కాని బైబిలు పరంగా అదే సరిగ్గా జరిగింది.

దేవుని వాక్యమేమి చెబుతున్నదో ప్రజలకు అర్థము చేసుకోలేదు. మరియు అది ఆదికాండము 1:26లో చూస్తాము "దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము; వారుసముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురు". మన జీవితముకు కొనసాగింపుగా నరుని కలుగచేద్దాము; మన వ్యక్తిత్వము యొక్క వ్యక్తీకరణగా నరుని కలుగచేద్దాము; మన శక్తిని కనపర్చువానిగా నరుని కలుగచేద్దాము. ఇప్పటివరకు మంచిగా ఉంది.

కాని దేవుడు మనిషి ఖచ్చితముగా ఇది పాటించాలని చెప్పిన ఒక విష్యాన్నిక్కడ చూస్తాము, పాటించవలసిన ఆపనేమిటంటే, నేనునిన్నుంచి తోటలోని పండ్ల నన్నింటినీ - అది కచ్చితంగా అందమైన తోటైయుంటుంది- మీరా చెట్ల పండ్లన్నింటినీ తినవచ్చుకాని ఒక్క చెట్టుది తప్ప. దేవుడిక్కడ పాటించవలసినదిగా చెప్పిన ఒక విషయము ఆసక్తికరంగా ఉందికదా? మరియు, మిగిలిన వాటన్నిటిలో, ఆదాము, అన్ని చెట్టులా పందులను తినగలిగిన వాడు, దేవునికి అవిధేయతను చూపడాన్ని ఎంచుకున్నాడు, అదే పాపమంటే అర్థము. దేవునికి

అవిధేయత చూపుట. అతడలా చేయుటకు, మంచి చెడ్డల తెలివినిచ్చు చెట్టు పండును తిన్నాడు. దానికి ప్రతిఫలంగా, జీవపు చెట్టు ఫలములను తినవలసిన వాడు బయటకు నెట్టివేయబడ్డాడు. మరియు రోమా పత్రిక చెబుతున్నది ఆసక్తికరంగా ఉంటుంది, ఆ ఒకవ్యక్తి పాపముచేయుట వలన, పాపము లోకములోనికి ప్రవేశించినది, మరియు పాపమువలన మరణము. కనుక ఇక్కడ శారీరక మైన మరణము గురించి కాదిక్కడ, ఎందుకంటే అతడు పాపము చేసినప్పుడు శారీరకంగా చనిపోలేదు; అయిననూ, ఆత్మీయముగా వెంటనే చనిపోయాడు; మరియు మరణము, శారీరక మరణము, ఆయనలో నెరవేర్చబడింది.

ఇక్కడొక సమస్య ఉంది: సమస్త వానవాళి ఇంకా ఆదాములోనుండి జన్మించలేదు. అయిననూ అతడు పాపము చేసినప్పుడు, అది మానవ జాతిలోనికి వైరస్సులా ప్రవేశించింది. మరియు ఈ వైరస్సుకు చికిత్సలేదు ఎందుకంటే అది మనలను దేవుని నుండి దూరము చేసింది. దేవుని జీవాన్ని కోల్పోయాడు; దేవునితో సహాయము చేయగల స్థితిని కోల్పోయాడు; దేవుని నుండి వారై పోయాడు. మరియు మనమందరమూ అదే స్థితిలో జన్మించాము. అదే బాధాకర వార్త. కాని ఒక శుభవార్త ఉంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును, ఆ శుభవార్త ఏమిటి? నా ఉద్దేశము, మనమందరమూ ఆదాము మార్గమును వెంబడించి పాపము చేసామన్న విషయాన్ని అర్థము చేసుకున్నాము. మరియు ఇప్పుడీ కార్యక్రమాన్ని చూస్తున్న వారిలో కొందరు, తమ్మును తాము పెద్ద పాపులుగా పరిగణించుకో గలరు, అవునా. అయితే మందిరానికి వెళుతూ తాము కొద్దీ పాపులమే అనుకునేవారిని గురించి చింతిస్తున్నాను. అదెందుకంటే వారు మనం కొద్దీ పాపులమే మరియు అందరిలా చేస్తారు కనుక పరలోకానికి వెళతాములే అనుకుంటారు. ఇదెంత ప్రమాదకరమైన పాపము?

డా. వైనే ఏ. బార్బర్: పాపము ప్రమాదకరమైనది, ఎందుకంటే దేవునికది అసహ్యము, మరియు ఇది మనలను దేవునినుండి వేరుచేసే విషయము. మరియు, మీకు తెలుసా, ఇది దాదాపుగా ఒక ఏడాది NFL ఆటలాంటిది, మరియు అది అన్నిటినీ మించిన గోల్. మరియు ఆ వ్యక్తి దాదాపుగా గోల్ చేయనై యున్నాడు, అది ఆ ఆటలో గెలుపు తెస్తుంది. ఒక్క అడుగు దూరంలో ఉన్నాడంతే. కాని దానినతడు సరిగా వేయలేక పోయాడు. మరియు దేవుడు మనకు ఏర్పర్చిన కొలమానమును అందుకోగల ఏ ఒక్క పురుషుడైనా లేక ఒక్క స్త్రీ అయినా ఈ లోకంలో లేరు. కనుక పాపము, అదెంత పెద్దదైనా లేక చిన్నదైనా మనలను దేవునినుండి దూరము చేస్తుంది.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : అవును, యేసు చెప్పినది, మీకు తెలుసా, "పరలోకమందున్న మీ తండ్రి పరిపూర్ణుడై యున్నందున మీరునూ పరిపూర్ణులై యుండండి". కనుక మీ పాపము గురించి మాట్లాడినప్పుడు, కాని మీరు పరిపూర్ణులని మారంటారా? నేనేమంటానంటే, మీకు తెలుసా, ఆ విషయముకై మీరు మీ భార్యను అడగండి. నిజమేమంటే, పరిపూర్ణులైనవారు ఒక్కరైనా ఉంటారని నేననుకోను. మనము కాకుంటే, మనము పరలోకానికి వెళ్లము. మనము దేవునికి దూరస్థులమైనాము. కనుక శుభవార్త యేమంటే? పరిహారం యేమిటి? నేను రక్షించబడకుండా మీతో మాట్లాడుతూ అస్సలు "రక్షించబడతామంటే" ఏమిటి అని ప్రశ్నిస్తే? అదేమిటి?

డా. వైనే ఏ. బార్బర్: మంచిది, ఒక దానినుండి విడిపించబడుట లేక తప్పించబడుటని అర్థము. కాని మనము దేనినుండి విడిపించబడ్డామో మొదట అర్థము చేసుకోవాలి. మనమందరమూ ఈ శుభవార్త అంగీకరించకపోవుటతో నరకమునకు వెళుతున్నాము మరియు దేవునికి దూరస్థులమైనాము. శుభవార్త ఏమిటంటే యోహాను 3:16. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన

అద్వితీయకుమారునిగా3 పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఇపుడు, ఒక పండితునిగా, ఈ విషయముపైన గ్రీకు పండితునిగా, "విశ్వసమనే" మాటయొక్క అర్థమును నేను తెలుసుకోవా లనుకున్నాను. బైబిలు దీనినెలా ఉపయోగించింది? గ్రీకులో అన్ని రకములైన మార్గములు ఉన్నవి, నిజమేమంటే దీనిపై మీరు గ్రీకు పండితులు, కనుక సాంకేతికంగా ఒక్కసారి ఆలోచిద్దాము. "విశ్వాసమనే" మాటకు అర్థమేమిటి, యేసు మరణముద్వారా నా పాపములకు ప్రాయశ్చిత్తము చేసినాడని విశ్వసించమని బైబిలు చెప్పుట వలన నేనలా చేశానని నాకు తెలుసు. కాని దాని అర్థమేమిటి?

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, " విశ్వసించుట" అనే ఈ మాట గ్రీకు భాషలోని మూల మాటయైన "పైతో" నుండి వచ్చింది. ఆ మాటకు అర్థమేమంటే పూర్తిగా ఒప్పించబడుట- ఒప్పించబడుట, మనమా మాటను ఉపయోగించాలనుకుంటే - అంటే మనము విశ్వసించడానికి ఇష్టపడి లోబడి మరియు దాని ప్రకారం చేసెదమని చెప్పడము. తాను విశ్వసించిన వాటి ప్రకారముగా ఒక వ్యక్తి ప్రవర్తించడములేదంటే అతడు దానిని విశ్వసించలేదని అర్థము. అదెలా ఉంటుందంటే ఎప్పుడో 1800 సంవత్సరములో ఒక వ్యక్తి నేను నయగారా జలపాతమును తాడుపై దాటగలనని చెప్పి చేసినట్లుగా ఉంటుంది. మరియు ఇప్పుడు నేను జనులను చూడగలను, మీకు తెలుసా, "యిథెల్, యిథెల్, ఆ కెమెరా అందుకో. మానమొక వ్యక్తి నయగారాలో పడిపోవటం చూస్తాము".

కనుక ఇప్పుడతడు అక్కడికి వెళ్లి అన్నాడు, "మీలో ఎంతమంది నేనిది చేయగలనని నమ్ముతున్నారు?" ప్రతి ఒక్కరు చేతులు ఎత్తారు. అతడేమి చేసాడంటే తాడుపై నడుచుకుంటూ వెళ్లి వచ్చాడు. తర్వాత అతడొక చక్రాల

బండిని తీసుకుని, దానిలో ఎక్కువ బరువును ఉంచి, దాదాపుగా 200 పండ్ల బరువును ఉంచి, అన్నాడు, "నేను దీనిని తోసుకుని వెళ్లగలనని ఎంతమంది నమ్ముతారు?" ఇది అసలైనది, ఒక వ్యక్తి నయగారా నీటిలో చక్రాల బండితో పడిపోనున్నాడు. మీకు తెలుసా, మేమలాంటిది అస్సలు చూడలేదు అక్కడ. మేము విశ్వసించాము. అది సరిపోతుంది అతడు తోసుకుంటూ వెళ్లి తిరిగి వచ్చాడు. అతడన్నాడు, "ఇప్పుడు, మీలో ఎంతమంది నేనొక వ్యక్తిని ఈ చక్రాల బండిలో ఉంచుకుని అటువైపునుండి ఇటుకు నడవగలనని నమ్ముతున్నారు?" ప్రతి ఒక్కరి చేతులు పైకి లేచాయి. అప్పుడతడు మొదటి వరుసలో ఉన్న ఒకరి వైపు చేయి చూపించి అన్నాడతడు, "హే, అయ్యా మీరు" ఎవరు, ఎవరు నేనా? అతడన్నాడు, "నీవు చేతిని పైకెత్తావు, నేను చేయగలనని నీవు విశ్వసించావు. కనుక ఇప్పుడు వచ్చి చక్రాల కుర్చీలో కూర్చో అందరికీ చూపుదాము". "లేదు, నా చేతిలో నొప్పిగా ఉంది". అకస్మాత్తుగా అందరి చేతులలో నొప్పి మొదలయింది. ఎందుకంటే విశ్వాసముంటే చక్రాల బండిలో కూర్చోగలగాలి. దేవుడెవరనేది మనకు అర్ధమయింది చెప్పగలము, కాని అది లేఖనానుసారమైన విశ్వాసము కాదు. విశ్వాసమంటే మనము చెప్పేవాటిని పూర్తిగా మానసికముగా మరియు హృదయపూర్వకముగా మరియు గ్రహింపుతో పనిచేయడము.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అవును, ఇక్కడ మనముందుకు వస్తున్న "పశ్చాత్తాపము" గురించి మాట్లాడనున్నాము. పశ్చాత్తామపులోని కొంత భాగము నీవు నీ మనస్సును మార్చుకోడము. మరియు 200 దేశాలలో యేసును దేవునిగా అంగీకరించని వారనేకులు ఉన్నారు. దేవుని గురించిన నీ మనస్సును మార్చుకోవాలి. యేసు ఎవరు ఆయన ఏమి చేసాడనే విషయములో నీ మనస్సును మార్చుకోవాలి. మనమందరమూ చేసిన పాపములకొరకై చనిపోవుటకు దేవుడతనిని లోకమునకు పంపించాడు.

నీకది అర్ధముకాక పోవచ్చు, కాని అదే దేవుడు చెప్పినది మరియు నీవు విశ్వసించాలని కోరేది మరియు ఎప్పుడైతే నాకుమారునిపై అతడు చేసిన దానిపై నమ్మిక యుంచుతావో అప్పుడు నీతిమంతుడుగా తీర్చబడుటనే మాట వస్తుంది. "తీర్చబడుట" అనే మాటకు అర్థమేమిటి?

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, తీర్చబడుటనే మాట అద్భుతమైన మాట, "నేను పాపమే చేయనటువంటి వానిగా ఎంచబడుట". దీనిని వివరించడానికి నా యొద్ద ఒక కథ ఉన్నది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : అవునా, ఆ కథ నాకు చెప్పండి.

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, నా కుమారుడు, కొంతకాలం క్రితం, ఫుట్ బాల్ ఆట చూడటానికి ఫ్లోరిడా జార్జియాకు వెళ్ళాడు, నా కుమారుడు, స్టీవెన్. మంచిది, నేనతనికి ఫోనులో మాట్లాడి, అన్నానతనితో, నీకు టిక్కెట్టస్సలు దొరకదు. కాని దొరికింది. అతడునాకు ఫోన్ చేసన్నాడు టికెట్టు దొరికింది. ఎంతకు అది అతనికి దొరికిందో. ఒకటి 30 డాలర్ల కనుకుంటా అయినా తక్కువే అనవచ్చు.

అతడు లోపలి వెళుతుండగా ఎవరో ఆపి అన్నారు, "అబ్బాయ్, ఆ రెండు టికెట్లకు నీవెంత తీసుకుంటావు?" అతడన్నాడు 50 డాలర్లు. నా ఉద్దేశము, అతడు కాలేజీ విద్యార్థి. అమ్మాలనుకున్నాడు. నా ఉద్దేశము, దానిని అమ్మి కొంత డబ్బు సంపాదించు కోవాలనుకున్నాడు. కాని ఆ వ్యక్తి అన్నాడు, "యుఆర్ అండర్ అరెస్ట్". అతని చేతులకు సంకెళ్లు వేసి అతడిని ఆ పట్టణ జైలుకు తీసుకు వెళ్లిపోయారు. నాకా విషయము స్టీవెన్ స్నేహితులతో ఒకరు ఫోన్ చేసి చెప్పారు. అతడన్నది, "అయ్యా బార్బర్" అని, "మీకిది చెప్పడానికి భయపడుతున్నాను, కాని స్టీవెన్ జైలులో ఉన్నాడు". నేను నవ్వుతూ అన్నానతనితో, "అతడు జైలులో పెట్టబడేంతటి తెలివైనవాడు కాదు. అతడేమి చేశాడు?" అప్పుడతడు ఏమి జరిగిందో చెప్పాడు.

అంతే చాలు, నేను ఆ జైలు అధికారికి ఫోన్ చేసాను. జైలు అధికారి ఆ ఫోనులోనే నాతో అన్నాడు. "అయ్యా బార్బర్, అతనినిక్కడే వదిలి పెట్టివేస్తాను". అందుకున్నాను, "మీరెంతో మంచివారు, అతని నక్కడే ఎందుకు విడిచిపెట్టా లనుకున్నారు?" దానికతడు ఉదయమునే వచ్చే జడ్జి గారికి ఈ చట్టమంటే అస్సలు ఇష్టములేదు ఏకేలాగైనా దీనిని తన రికార్డులలో నుండి తీసివేయాలనుకుంటున్నాడు అన్నాడు. అంత చాలు, తర్వాతి ఉదయం జడ్జి గారు వచ్చారు, మరియు అంతే చాలు, ఇప్పుడు మీరు ఉన్న ఈ రాష్ట్రమునకు చెందినంత వరకు నీవు ఇక్కడికి వచ్చినట్లుగా ఏవిధమైన ఆధారాలు లేవు. మీరువెళ్లారు, దానినే మనము బైబిలు పరముగా మాట్లాడితే, మీరు పాపము అస్సలు చేయనట్లుగానే తీర్పు తీర్చబడినారు. అదే "తీర్చబడుట " అనే మాటకు అర్థము, దేవునితో సరిచేయబడుట; దానిని పొందుకోడానికి మనమేమీ చేయలేదు, కాని క్రీస్తుద్వారా నీతిమంతులముగా తీర్చబడినాము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : అవును, రోమా 5:1 నాకెంతో ఇష్టము, "కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి", మన పనుల వలన కాదు "క్రీస్తునందు విశ్వాసము వలన". "కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి... దేవునితో సమాధానము కలిగియుందము". అది తెలుసుకోడానికి ఎంత గొప్పగా ఉంది, మన ప్రభువైన యేసు క్రీస్తుద్వారా మనము దేవునితో సమాధాన పర్చబడినాము.

ఇప్పుడు, మనము చిన్న విరామం తీసుకోనున్నాము. మనము తిరిగివచ్చిన తర్వాత తరువాత మాటను చూడనున్నాము. మనము మారుమనస్సు పొందవలెనని కూడా బైబిలు చెబుతున్నది. మీరు విశ్వసించాలి, మరియు మారుమనస్సు పొందాలి. ఇది వివాదాస్పదమైన మాట, "నేనెలా మారుమనస్సు పొందాలి; మరియు

ఎంత వరకు మారిపోనట్లయితే సరిపోతుందనేవి నాకెలా తెలుస్తాయి?" అని ప్రజలంటారు. మనము తిరిగి వచ్చిన తర్వాత ఆ విషయాలనే మాట్లాడనై యున్నాము. కార్యక్రమాన్ని చూస్తూనే ఉండండి.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది, తిరిగి వచ్చాము. మనము డా. వైనే బార్బర్ తో మాట్లాడుతున్నాము, మరియు మనము అతిముఖ్యమైన విష్యం చర్చిస్తున్నాము, యేసు క్రీస్తుతో సంబంధమునకు వచ్చే ప్రజలకు ఉండవలసిన ప్రాథమిక విషయాలేమిటి? మీరొక వేళా క్రైస్తవులు కాకపోవచ్చు మరియు మీకు ఈ విషయాలు కచ్చితముగా కావలసి యుండవచ్చు. మీరు క్రైస్తవులైనట్లయితే, ఇది వినమని చెబుతున్నాను, ఎందుకంటే క్రీస్తును నిజముగా తెలుసుకునే స్థానములోనికి క్రైస్తవులలో కొందరికా చేరుకోలేదనే భయము నాకున్నది. మీకు బుర్రలో చాలా జ్ఞానమున్నది, కానీ వైనే గారు చెబుతున్నట్లుగా మీరింకా యేసు యొక్క చక్రాల బండిలోనికి చేరుకోలేదు మరియు మీకు మీరుగా పూర్ణముగా ఆయన చేతులకు అప్పగించుకుని ఆయనను విశ్వసించలేదు. కనుకనే, వైనే, ఇప్పటివరకు మీరు చెప్పినది ఒక్క సారి గుర్తుచేసి, తరువాత మిగిలిన విషయాలను చెప్పండి, అదేమంటే, మారుమనస్సంటే ఏమిటి?

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, మీకు తెలుసా, ఆదాము పాపాముచేసాడు ఆదికాండము 3. మరియు లేఖనములో పరిశీలిస్తే, ఇప్పుడు మనమందరమూ పాపముచేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకున్నాము. రోమా 6:23, "ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము". అదే బాధాకర వార్త. కాని తరువాత అంటున్నాడాయన, "యితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్య జీవము". కనుక ఇప్పటివరకు మనము మాట్లాడినదేమంటే, కొంత బాధాకర వార్త ఉన్నది: మనమందరమూ పాపములో పుట్టాము. అదే నేడు మన ప్రపంచములోని సమస్య. ప్రజలు ఇది అని లేక అది అంటుంటారు.

కాదు, ఇది పాపపు సమస్య. మనమది అర్థము చేసుకునేంతవరకు, మరియు పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు తెలియచేయించనంతవరకు, మరియు క్రీస్తు ఎదుట మోకరించనంత వరకు, శుభవార్త యొక్క రెండవ వైపును మనము అర్థము చేసుకోలేము. శుభవార్త యేసు మన జీవితములోనికి వచ్చినప్పుడు మొదలౌతుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : సరే, మారుమనస్సంటే ఏమిటి?

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, నా ఉద్దేశములో మారుమనస్సంటే, విశ్వాసము మరియు మారుమనస్సు ఒకే నాణెమునకు ఉన్న రెండు ముఖములు. అయితే కొందరు ఏది మొదటిది ఏది రెండవదాని వాదిస్తారు. కాని మూలాంశమేమంటే, అది నిజమైన విశ్వాసమైతే, నిజమైన విశ్వాసమైతే, అది హృదయమును మార్చుట మాత్రమే కాక, మనస్సును మార్చుతుంది మరియు జీవితమును మార్చుతుంది. నామట్టుకు అవి రెండూ ఒకదానితో ఒకటి ఉంటాయి, మీకు తెలుసా, వాటిపై వాదించుకొనుట హాస్యాస్పదం. అది ఒక వ్యక్తి క్రీస్తు ఎదుట మోకరించి మరియు నిజముగా విశ్వసించిన వెంటనే జరుగుతుంది. మనమెప్పటికే విశ్వాసం గురించి మాట్లాడుకున్నాము. అదేమిటి? అది కేవలము పైపైనదే కాదు. అది హృదయానికి చెందినది. ప్రభువైన యేసుక్రీస్తును లోపలి ఆహ్వానించి ఆయన ఎదుట హృదయమును పరిచిన తరువాతనే ఆ హృదయములోనుండి మారుమనస్సు పొంగుతుందని నా ఉద్దేశము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును, అదే దేవుడే నీలో చేసే గొప్ప విషయము. దానిని నీవు తయారు చేసుకోలేవు. ఇప్పుడు, ఎంత వరకు నేను మారుమనస్సు పొందాలి? ప్రజలంటారు, "సరిపడినంతగా నేను మారుమనస్సు పొందానా?". ఎందుకనగా మనమది చర్చించనున్నాము, మీకు తెలుసా, మీరు చివరికి అయితే క్రైస్తవులుగా ఉండిన తర్వాత కూడా పాపముకు, శరీరానికి మరియు మీ జీవిత మంతటిలోని పాపమునకు అతుకబడి యున్నారని కనుక మీకు ఆశలు ఉన్నవని గుర్తించగలుగుతారు. మరియు మీరనేది,

సరిపడునంతగా మారుమనస్సు పొందానా? సరిపడినంత విశ్వాసము ఉందా? నాకెలా తెలుస్తుంది? నేను నిజముగా రక్షించబడినాననే నమ్మకం, వైనే, నాకెప్పుడూ కలుగుతుంది?

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, నమ్మకము దేవుని వాక్యములోనుండి కలుగుతుంది. అది ఆత్మ సాక్ష్యము నుండి వస్తుంది. రోమా 8:16 లో, "మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు". మరియు ఇది దేవుని వాక్యమును అధ్యయనము చేయుట వలన కూడా కలుగుతుంది. నేనిది ఆలోచించినప్పుడు, నాకు వివాహమైన సన్నివేశమును గుర్తుచేసుకుంటాను. నేను మెట్లమీదనుండి నడుస్తున్నాను, డయానా చాలా అందముగా ఉంది. ఆమె వచ్చిన తర్వాత, బోధకుడు నేను చెప్పవలసిన ఒడంబడిక లన్నింటినీ చెబుతున్నాడు. అతడేమి చెబుతున్నాడో నాకేమీ తెలియదు. నేను దేనికి ఒడంబడిక చేస్తున్నానో కూడా తెలియదు. కాని నాకు తెలిసినంత వరకు, దానికి నేనంగీకరించాను. కాని వివాహమై ఇప్పటికి 43 సంవత్సరాలయింది. నేనారోజున చేసిన దానికన్నా ఎంతో ఎక్కువగా ఇప్పుడు నేను వాటిని అర్థము చేసుకున్నాను. మరియు అనేకులకు, వారు విశ్వాసులైనప్పుడు, అది ప్రారంభ స్థానమన్న విషయాన్ని అర్థముచేసుకోరు. అది ముగింపు కాదు; అది ప్రారంభము. కనుక ఎప్పుడైతే వారు ముందుకువచ్చి తాము ఆయనను గురించి అర్థము చేసుకున్నంతగా తమను తాము ఆయనకు సమర్పించుకుంటారో అప్పుడు ప్రక్రియ మొదలౌతుంది. అప్పుడది ఎదుగుతుంది. ఎదుగుతుంది. ఓహ్, తరువాతి రోజు ఉదయం మీరింకా దేనిని విడిచిపెట్టలేదో కనుగుంటారు. కాని అది ఆయనను విశ్వసించే తరుణము. దానికింకా ఏదైనా కలపవలసి యుంటే, అప్పుడు మనము రక్షించబడలేదు. రక్షణ కృపచేతనే. అది ఒక్కటి మాత్రమే మార్గము. మరొక మార్గము లేదు.

డా. జాస్ ఆంకర్ బర్గ్:     : అవును, క్రైస్తవుడిగా, అయినందుకు చేయవలసిన పనులను గురించిన అవసరంలేని ప్రాముఖ్యత యివ్వబడుతుందని అనుకుంటున్నాను. మరియు నీవు నిజంగా రక్షించబడ్డావా అనే దానిని నీ జీవితమును చూసి తెలుసుకోవాలని ప్రజలు చెప్పారు. ఆసక్తికరంగా జాస్ కాల్విస్ తనకు తానుగా చెప్పినది, నీవాలా చేసినట్లయితే నీ జీవితమంతా ఆందోళనలో ఉంటావు, ఎందుకనగా వారింకా పరిపూర్ణులు కాలేదు. కనుకనే మరొకసారి, నమ్మకానికి ఆధారమేమిటి? మీరుదానివైపు చూడకుంటే, మీరెక్కడ చూడవలసి యుంది?

డా. వైనే ఏ. బార్బర్: నీ జీవితములో ఆత్మయొక్క సాక్ష్యము తోను; మరియు, హృదయము మార్చబడినప్పుడనుకుంటాను. ఇది హృదయానికి చెందినది. ఎప్పుడైతే మన హృదయము మార్చబడుతుందో పేతురు పత్రికలో చెప్పబడినట్లుగా ఆయన దైవిక స్వభావంలో బాగస్తులమౌతాము. అది భిన్నమైన విషయము; ఆ స్వభావము మునుపు మనకు లేదు. ఇప్పుడు ఆయన హృదయము మనలో ఉండుటవలన, ఆయన మనలో పనిచేసి, తండ్రి యొద్దకు మనలను నడిపిస్తాడు. ఆ మార్గములోనికి మనలను నడిపిస్తాడు. అప్పుడు సహజ రూపముగా, ఒక్క రాత్రిలోనే, మానసికపరమైన దైవిక ఆలోచనలను దేవుడు మనకు ఇస్తాడు.

డా. జాస్ ఆంకర్ బర్గ్:     : నీ ముందు మరియు తరువాతి  జీవితమును వివరించండి: ఇది నీ జీవితములో జరగడానికి ముందు మరియు తరువాత.

డా. వైనే ఏ. బార్బర్: మంచిది, అంతకుముందు కేవలము ప్రదర్శన, పెట్టెలను పరీకాశించుట. నేనిది చేసాను; నేనది చేసాను; నేనది చేసాను; నేను సరిగానే ఉండాలి. దాని తర్వాత నన్ను రక్షించింది ప్రార్థన అనుకున్నాను. ప్రార్థన ఎవ్వరినీ రక్షించలేదు. మనలను రక్షించేది యేసే. కాని ఆయన ముందుకు

వచ్చినప్పుడు ప్రార్ధన తప్పకుండా ఉంటుంది. కాని నేను అదే ప్రార్ధనను మరలా ప్రార్ధించుటకు ప్రయత్నించాను. మరొక చిట్టాను పరీక్షించడానికి ప్రయత్నించాను. కాని చివరికది నాపై ఉదయించింది, ఒక్క నిమిషం ఆగండి, నేను చేస్తున్న ప్రతిదానిని లేఖనము తప్పుపడుతుంది. మనము దానిని తరువాత మాట్లాడుకుందాము, కాని ఆ లేఖనము కూడా క్రీస్తు ఇచ్చినదే. తరువాత ఆయన లోకములోనికి వచ్చాడు, తాను స్వయముగా కలుగచేసినదది, మరియు ఆయన మన పాప భారమును తనపై వేసుకొనెను. ఆయన ఒక మనిషిగా, దేవా మానవునిగా, వందశాతము దిగివచ్చిన దేవుడుగా పరిపూర్ణ జీవితమును జీవించి సిలువను అనుభవించి, మనము చెల్లించవలసిన ప్రాయశ్చిత్తమును మనము చెల్లించలేనప్పుడు తాను చెల్లించనవసరం లేకున్ననూ మన కొరకు చెల్లించి, తరువాత పునరుత్తానుడై మరలా పరలోకమునకు ఆరోహణుడాయెను. తరువాత మనలో నివసించుటకు తన ఆత్మను పంపించెను. ఇది మనపై ఆయన ముద్ర. ఆయన మన పాపములను గూర్చియూ, తీర్పును గూర్చియూ మరియు నీతిని గూర్చియూ ఒప్పింపచేయుటకు లోకమునకు వచ్చెను. ఆయన మనకు తెలియచేయుటకు వచ్చెను. మరియు ఇప్పుడు నిజముగా వెనువెంటనే మొదలయ్యే అంతర్యుద్ధము ఉన్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును. క్రీస్తును అంగీకరించిన తరువాత ఎదురయ్యే అంతర్యుద్ధమును గురించి చర్చించుకుందాము. ఒక స్త్రీ ముందుకు వచ్చి ఎంతో ఆసక్తికరమైన విషయం చెప్పిందనుకోండి. అదేమిటో చెప్పండి. మనమిప్పుడు ఈ మాటను చూడనున్నాము. అదేమంటే "శుద్ధీకరించ బడుట" సరేనా?

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, శుద్ధీకరించబడటమంటే, నా నిర్వచనము, దేవుడు ఇదివరకే మనమేమై యున్నామని చెప్పాడో దానికి అనుకూలంగా జీవించుట. అదే మనమెక్కడ మాట్లాడుకుంటున్న దానికి మూలాంశము. దేవుని వాక్యము ద్వారా మనమాయనను యెరుగుదుము. మరియు అదే దేవుని వాక్యము

వలన మనమెలా మార్చబడి యున్నామో కూడా తెలుసుకుంటాము. మరియు కొలస్సి పత్రికలో వాలే, మీరిదివరకే ప్రభువైన యేసు క్రీస్తునందు సంపూర్ణులై యున్నారు. కనుక ఆ స్త్రీ నాయొద్దకు వచ్చి చెప్పింది, "వైనే, నేను రక్షించ బడినప్పుడు నరకమునుండి విడిపించబడినాను". దానికి ఆమెకిచ్చిన నా మొదటి సమాధానమేమంటే, "సామాన్యమైన క్రైస్తవ జీవితానికి ఆహ్వానము". కాని దానికందామె, "నీవు దాని గురించి నాకు చెప్పలేదు".

అది మనమింతకు ముందెన్నడూ ఉండనటువంటి స్థలములో నుంచుతుంది. రోమా ప్రత్రికలో, పౌలు అంటున్నది, మీకు తెలుసా మీరు రక్షించ బడకముందు నీతిని గురించి మీరు ఆలోచించలేదు. అదంతా పెద్దదిగా అనిపించలేదు. కాని మీరు రక్షించబడినతర్వాత అది పెద్ద యుద్ధముగా మారింది. అదే రోమా 6 లో మన శరీరముతో మనకు యుద్ధమున్నదని చెప్పడములోని తాత్పర్యము. అవును, నాకొక నూతన స్వభావమున్నది, నేను క్రీస్తు స్వభావంలో పాలివాడనైనాను; అయిననూ నేనింకా శరీరమును అధిగమించాలి. మరియు క్రీస్తును అంగీకరించిన క్షణములోనే మన హృదయములో మొదలై నిత్యముండే యుద్ధము.

అవును, ముందు మనమింకా దానిని గురించి చర్చించనున్నాము. మన శరీరము పాపమునకు బానిసై పోయింది అయితే దానిని జయించడానికి దేవుడెలా సహాయము చేస్తున్నాడనే వాటిపై మా యొద్ద ఒక కార్యక్రమమంది. కాని మనయొద్ద ఒక్క నిమిషమే మిగిలుంది. వైనే. నాజీవితములోనికి యేసును ఉండమని పిలువాలనుకుంటున్నాను. పరిశుద్ధాత్మ నాలో నివసించుటను నిజముగా చూడాలనుకుంటున్నాను. నా పాపములు క్షమించబడాలి. అది నాకు తెలుసని" చెప్పే ప్రజల కొరకు. అటువంటివారు మీతో కలిసి ప్రార్థించులాగున ప్రార్థన చేయమని కోరుతున్నాను, వారధి నిజముగా చేస్తే దేవుడు తప్పక వారిని రక్షించును. క్రీస్తు వారిలోనికి వచ్చును. ఈ ప్రార్థన చెయ్యండి.

డా. వైనే ఏ. బార్బర్: తండ్రీ, ఇప్పుడే నేను పాపినని అర్థము చేసుకున్నవాడనై నీ ముందుకు వస్తున్నాను. మరియు, ప్రభువా అదెక్కడినుండి వస్తుందో వాక్యము నుండి అర్థము చేసుకున్నాను. నేను పాప శాపములోనే జన్మించియున్నాను. కాని తండ్రీ, నీవు నీ కుమారుని లోకమునకు పంపించి నేను నా పాపములకు చెల్లించలేని ప్రాయశ్చిత్తమును తాను చెల్లించ నవసరము లేకున్ననూ నాకు బదులు చెల్లించడానికి సిలువలో మరణించులాగున నీ కుమారుడైన యేసును పంపించేంతగా నన్ను ప్రేమించినందుకు నీకు కృతజ్ఞతలు. తండ్రీ, ఇప్పుడే ప్రభువైన యేసు క్రీస్తును నా జీవితములోనికి రమ్మని, వచ్చి నా పాపముల నుండి మరియు నానుండి నన్ను రక్షించమని వేడుకుంటున్నాను. మరియు తండ్రీ నిజమైన నూతన జన్మ అనుభవము మరియు రక్షణను గురించి తెలియచేసినందుకు వందనములు. తండ్రీ నీకు స్తుతులు. యేసు క్రీస్తులో నీవిచ్చిన ప్రశస్తమైన బహుమానము కొరకు వందనములు. యేసు నామమున ప్రార్దిస్తున్నాము. ఆమెన్.

ఆమెన్. వందనములు, వైనే. బైబిలులో గమనిస్తే ఎవ్వరైననూ - అనగా మీరుకూడా - ప్రభువు నామమందు మొఱ్ఱపెట్టినయెడల. నీవా ప్రార్ధన ప్రార్ధించియుంటే, అదే ఇప్పుడు చేసింది. చివరి మూడు మాటలు: రక్షించ బడును. అదే దేవుడు నీకొరకు చేసినది. ఇప్పుడు, వీక్షకులారా, వచ్చే వారంలో మేము చర్చించబోయే అంశము, ఆ స్త్రీ చెప్పినట్లుగా, మీరు క్రీస్తును అంగీకరించి ఆయన మీ హృదయములోనికి వచ్చినప్పుడు నరకపు బంధకములు తెంచబడితే మరి మన అంతరంగములో జరుగుతున్న ఈ యుద్ధము ఏమిటి? మీరు అన్ని ప్రసంగములను వినిన తర్వాత, క్రైస్తవ జీవితమును జీవించడానికి ప్రయత్నించిన తర్వాత కూడా విఫలమవ్వడానికి కారణమేమిటి? నీవు క్రైస్తవుడైననూ క్రీస్తు చెప్పినట్లుగా జీవించుటలో విఫలమవ్వడానికి కారణం మేమిటి? వీటన్నిటి గురించి వఇ వచ్చేవారంలో వివరించనున్నారు. ఇది ఆనందకర, అద్భుతమైన, సంతోషకరమైన సమాచారం. మీరు దానిని పోగొట్టుకోవాలనుకోవడము లేదు కదూ, తప్పక చూడండి.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org